క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలు పరిశీలిస్తున్న ఎస్ఐ షేక్ శంకర్

సంతకవిటి: మండలంలోని మందరాడ, కాకరాపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ షేక్ శంకర్ గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన ఆయన వివాదాలకు చోటులేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు.

హమ్మయ్యా.. చెత్త తొలగించారు!

సాక్షి ఎఫెక్ట్...

రామభద్రపురం: మండల కేంద్రంలోని చొక్కాపు వీధిలో పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు గురువారం తొలగించారు. గత కొన్నిరోజులుగా ఈ వీధిలో కానరాని పారిశుద్ధ్య చర్యలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ నెల 21వ తేదీన ప్రభుత్వ ఆశయానికి తూట్లు అనే శీర్షికన సాక్షి దినపత్రిక కథనం ప్రచురించింది. స్పందించిన అధికారులు పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేసి, వీధిలోని చెత్తను తొలగించారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

50 మద్యంసీసాల స్వాధీనం

సంతకవిటి: మండలంలోని పొనుగుటివలస జంక్షన్‌లో గురువారం చేపట్టిన వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 50 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ షేక్ శంకర్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి, రాజాం మండలంలోని గడిముడిదాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గృహ నిర్మాణాల పరిశీలన

వంగర: మండలంలోని వీవీఆర్‌పేట, రాజుల గుమ్మడ తదితర గ్రామాల్లోని జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను హౌసింగ్ ఈఈ నిమ్మకూరి జయరత్నాకర్ గురువారం పరిశీలించారు. ఇళ్లనిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ జి.పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శంఖారావ సభను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్

బాడంగి: విశాఖ జిల్లాలోని భీమిలిలో ఈ నెల 27వ తేదీన జరిగే వైఎస్సార్ సీపీ ఎన్నికల శంఖారావ సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్ కోరారు. స్థానిక ఎంపీపీ చాంబర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటనాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల శంఖారావాన్ని భీమిలి సభ నుంచి పార్టీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తున్నందున ప్రతీ మండలం నుంచి 500 మందికి తక్కువ కాకుండా సభకు బయలుదేరేలా స్థానిక నాయకులు చూడాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయ ఖాయమని, బొబ్బిలి నియోజకవర్గంలో కూడా మనదే గెలుపు అని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, జేసీఎస్ కన్వీనర్ ఎం.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ

తెర్లాం: ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని మండల వైస్ ఎంపీపీ, మండల జేసీఎస్ కన్వీనర్ చేపేన సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. మండలంలోని వెలగవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణీ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి, కాసేపు మాట్లాడారు. టీడీపీ హయాంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని, పాఠశాలల అభివృద్ధిని గాలికొదిలేసిందని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మనబడి నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. విద్యార్థులంతా ఈ ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకుని, జ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనుంజయరాజు తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి: సెల్ఫీ స్టాండ్ వద్ద ఓటరు అయినందుకు గర్విస్తున్నా అని చాటి చెబుతున్న ఆర్డీవో సాయిశ్రీ



ఓటు హక్కు గర్వకారణమంటున్న మున్సిపల్ కమిషనర్ ఎస్ శ్రీనివాసరావు



రాజాం సిటీ: ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఓటు అక్షర ఆకారంలో విద్యార్థినులు

ఓటు వజ్రాయుధం

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులంతా ఓటు గొప్పతనం వివరించారు. ఓటరు చేతిలో వజ్రాయుధం ఓటు అని, అర్హులంతా ఓటుహక్కు పొందాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఓటు ఆవశ్యకత తెలియజేస్తూ అవగాహన ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, సీనియర్ సిటిజన్లకు సన్మానాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్.



సంతకవిటి: ఓటు గొప్పతనం వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



బాడంగి: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ రఫీజాన్, ఎంపీడీవో ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రామ్‌దాస్



బొబ్బిలి: ఓటుహక్కు అవగాహన ర్యాలీలో ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో రవికుమార్



తెర్లాంలో ఓటర్ల దినోత్సవం ర్యాలీలో తహసీల్దార్ రత్నకుమార్, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్ఐ రమేష్



వంగర: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ ఐజాక్ తదితరులు



రేగిడి: సీనియర్ ఓటర్లకు సత్కారం



రామభద్రపురం: ర్యాలీలో తహసీల్దార్ సులోచనాణి, ఎస్ఐ జ్ఞానప్రసాద్, విద్యార్థులు



రాజాం సిటీ: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న దృశ్యం



తెర్లాం పోలింగ్ కేంద్రం వద్ద సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్ రత్నకుమార్, ఎంపీడీవో రామకృష్ణ



బాడంగి: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ శంకరరావు

మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ సీపీనే..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

• ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

రామభద్రపురం: రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని, 2024 ఎన్నికల్లో పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు జోష్యం చెప్పారు. ఈ నెల 27వ తేదీన విశాఖ జిల్లాలోని భీమిలిలో జరిగే ఎన్నికల శంఖారావ సభకు నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు స్థానిక మండల పార్టీ కార్యాలయానికి గురువారం వచ్చిన ఆయన విలేకరులతో కాసేపు మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే నవరత్నాలు(సంక్షేమ పథకాలు)ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, ప్రతి గడపలో సంతోషాన్ని నింపారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగేలా పాలన కొనసాగిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబు అండ్ కో..కి మతిస్థిమితం కోల్పోయి విమర్శలు చేస్తున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో పేదవర్గానికి, రాజులకు మధ్య పోటీ జరగనుందని, ఈ పోటీలో 15 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో పేదవర్గం గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 15 ఏళ్లు అధికారంలో ఉన్న రాజులు నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కనీస అభివృద్ధి గురించి ఆలోచన చేసే మనస్తత్వం లేని అసమర్థులని విమర్శించారు. అభివృద్ధి అంటే బూటకపు కబుర్లు, మైండ్‌గేమ్‌లు ఆడుకుని తిరగడం కాదన్నారు. నియోజకవర్గంలో గ్రోత్ సెంటర్, వెంగరాయసాగర్, సబ్‌కోర్టు నా హయాంలోనే తెచ్చానని, గతంలో తనలా ఈ నియోజవర్గంలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎవరూ లేరన్నారు. అభివృద్ధిలో మా అధినాయకుడు సీఎం జగన్‌ను ఆదర్శంగా తీసుకుని, అభివృద్ధి చేస్తున్నానన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే తప్పనిసరిగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాల్సిందేనన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలు అందించేందుకు సిద్ధంగా సీఎం సిద్ధంగా ఉన్నారని, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, పార్టీ మండల కన్వీనర్ అప్పికొండ లక్ష్మీనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎన్ రాయులు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి



పుచ్చలవీధిలో ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలే రాజేష్

• వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్

రాజాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలోని అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని పుచ్చల, మొండి, కుమ్మరి వీధుల్లో పర్యటించిన ఆయన ఈ నాలుగున్నరేళ్లలో ఆయా వీధుల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అక్కడి ప్రజలకు వివరించారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఇంటికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ విశేష కృషి చేస్తున్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలన్నారు. అనంతరం ఆయా వీధుల్లోని పలువురు వైఎస్సార్ సీపీ నేతలతో పాటు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు, పలు సంఘాల నేతలను కలిసి, పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, నల్లా శ్రీనివాసరావు, ఆసపు సూర్యం, విజయలక్ష్మి, దూబ గోపాలం, పిచ్చుక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా కులగణన



వంగర: రుషింగిలో కులగణన సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది



రేగిడి: ఖండ్యాంలో కులగణన సర్వే చేస్తున్న కార్యదర్శి దాలినాయుడు

వంగర: మండలంలోని రుషింగి గ్రామంలో కులగణన సర్వే గురువారం చేపట్టారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ నిబంధనల మేర పేరు, కులం తదితర వివరాలను సేకరించారు. ఈ సర్వే ద్వారా ఆర్థికంగా వెనబడిన వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేసి, సామాజిక సమతుల్యత ఏర్పడేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

రేగిడి: మండలంలోని ఆడవరం, అక్కన్నఅగ్రహారం, ఖండ్యాం గ్రామాల్లో పారదర్శకంగా జరుగుతున్న కులగణన ప్రక్రియను ఎంపీడీవో శ్యామలా కుమారి గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, సర్వే చేసి, వివరాలు సేకరించారు.



రాజాం: గడిముడిదాంలో కులగణనలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ రాజాం అధ్యక్షుడు రాజగోపాలనాయుడు

రాజాం: మండలంలో కులగణన సర్వే చాలా చురుగ్గా జరుగుతోంది. గడిముడిదాం గ్రామంలో జరుగుతున్న సర్వేను ఎంపీడీవో బాసూరి శంకరరావు, ఈవోపీఆర్డీ వి.శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు.

చురుగ్గా ఉపాధి పనులు



తెర్లాంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో పాల్గొన్న వేతనదారులు



బాడంగి: పూడివలసలో జరుగుతున్న ఉపాధి పనులు

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో ఉపాధి హామీ పథకం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. గురువారం ఎంపీడీవోలు, ఏపీవోలు పనిప్రదేశాలకు వెళ్లి, పనులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పనులు జరిగే ప్రదేశంలో తాగునీరు, ప్రథమ చికిత్స కిట్, టెంట్లు ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పని చేస్తున్న వారికే మస్తరు వేయాలని, నిర్దేశిత కొలతల్లో పనులు చేయించాలని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



రేగిడి: ఉపాధి పనుల్లో భాగంగా సాగునీటి కాలువలు బాగుచేస్తున్న దృశ్యం

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



రాజాం సిటీ: జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గురవాం కబడ్డీ జట్టు

రాజాం సిటీ: స్థానిక జీసీఎస్ఆర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు గురువారం హోరాహోరీగా జరిగాయి. పురుషులు, మహిళల విభాగంలో విజేతలను అధికారులు ప్రకటించి, నగదు బహుమతి అందజేశారు. బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో ఆదర్శనగర్, మహిళల విభాగంలో బొద్దాం జట్లు గెలుపొందగా, ఖోఖో పురుషులు, మహిళల విభాగంలో రేగిడి మండలంలోని అంబకండి జట్లు విజేతలుగా నిలిచాయి. కబడ్డీ విభాగంలో గురవాం పురుషులు జట్టు, వాలీబాల్ విభాగంలో వంగర మండలంలోని అరసాడ పురుషుల జట్టు, క్రికెట్ విభాగంలో సంతకవిటి మండలంలోని హొంజరాం జట్టు ప్రథమ స్థానంలో నిలిచాయని మున్సిపల్ కమిషనర్ ఎంవీ నాగరాజు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్ మహిళల జట్లు ఈ నెల 27వ తేదీన ఫైనల్ ఆడనున్నాయన్నారు.

బొబ్బిలి: స్థానిక పట్టణ పరిధిలోని గురుకుల పాఠశాలలో నియోజకర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఇక్కడి పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



పిట్టాడలో ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న ఎంపీడీవో త్రివిక్రమ్

మెంటాడ: మండలంలోని పిట్టాడ గ్రామంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ గురువారం చేపట్టారు. ఎంపీడీవో త్రివిక్రమ్ చేతులమీదుగా లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కొత్తకార్డులు అందజేశారు. ఈ కార్డుల ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ.25 లక్షల విలువైన వైద్యం చేయించుకోవచ్చని, ఈ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం



ర్యాలీలో ఎస్ఐ జ్ఞానప్రసాద్, తదితరులు

రామభద్రపురం: రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యమని ఎస్ఐ జానప్రసాద్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో హెచ్‌జీ ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్ లిమిటెడ్(6 లైన్ కాంట్రాక్ట్) ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ రాకపోకలు సాగించాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో 6 లైన్ కాంట్రాక్టు ప్రతినిధులు రంజిత్ సింగ్, షహదావాలమ్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.